క్లుప్తంగా

మొక్కల పెంపకానికి ప్రాధాన్యం

ఎచ్చెర్ల : ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల పెంపకానికి ప్రాధాన్యమివ్వాలని ఏపీఓ శోభా దేవి సూచించారు. గురువారం ఎచ్చెర్లలోని ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయం వద్ద సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువు గట్లు, రహదారు లకు ఇరువైపులా మొక్కలు నాటి సంరక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

పారిశుద్ధ్యంతోనే గ్రామాల ప్రగతి



చెత్తబుట్టలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: పారిశుద్ధ్యంతోనే గ్రామాలు ప్రగతి పథంలో పయనిస్తాయని ఎంపీపీ మొద లవలస చిరంజీవి అన్నారు. ఫరీదుపేటలో గురువారం ఇంటింటికీ చెత్త బుట్టల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి, పొడి చెత్త నిల్వ చేసేందుకు ప్రతి ఇంటికీ రెండు బుట్టలు అందజేస్తున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య వాహనం వచ్చేటప్పుడు చెత్త వేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు, నాయకు లు మొదలవలస కృష్ణ, సత్తారు గోపి తదితరు లు పాల్గొన్నారు.

తుది దశకు నారాయణపురం కుడికాలువ పనులు



పనులు నిర్వహిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: జిల్లా పరిషత్ నిధులు రూ.10 లక్షలతో చేపడుతున్న నారాయణపురం కుడి కాలువ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఫరీదుపేట నుంచి ఓలేటి అగ్రహారం వరకు 39 కిలోమీటర్ల మేర కాలువ విస్తరించి ఉంది. ఎచ్చెర్ల మండలంలో 7175 ఎకరాల సాగుభూ మి ఉంది. ఖరీఫ్‌లో శివారు భూములకు సాగు నీటి సమస్య లేకుండా పొక్లెయినర్లతో కాలువ లో పూడికల తొలగింపు, జంగిల్ క్లియరెన్స్ వంటి పనులు చేపడుతున్నారు.

ర్యాబిస్ వ్యాక్సిన్ తప్పనిసరి



పెంపుడు కుక్కకు వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: పెంపుడు కుక్కలకు ర్యాబిస్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారి వి.రమణ అన్నారు. గురువా రం జునోసిస్ దినోత్సవం సందర్భంగా ఎచ్చెర్ల పశువైద్య కేంద్రంలో పెంపుడు కుక్కలకు ర్యాబిస్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్లక్ష్యం చేయకుండా ప్రతిఒక్కరూ పెంపుడు జంతువులకు టీకాలు వేయించాలన్నారు.

మరింత విస్తృతంగా విద్యుత్ సేవలు



డీ-4 సెక్షన్ పనితీరును పరిశీలిస్తున్న ఈఈ బయ్యన్నాయుడు

శ్రీకాకుళం అర్బన్: నగరంలో మరింత విస్తృతం గా విద్యుత్ సేవలందించేందుకు కొత్తగా సెక్షన్ డీ4ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఈఈ బయ్యన్నాయుడు తెలిపారు. నగరంలోని డీ2 సెక్షన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కొత్త సెక్ష న్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ విని యోగదారుని సంతృప్తి శాతం పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ పంపిణీ సంస్థలు(డి స్కంలు) చిత్తశుద్ధిగా పనిచేస్తున్నాయని వివ రించారు. కొత్త సెక్షన్‌లో కేటాయించిన ఉద్యో గులంతా నిబంధనల ప్రకారం పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఏవో తాతా చార్యులు, డీ4 ఇన్‌చార్జి ఏఈ బగ్గు రాంబాబు, డీ2 ఏఈ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

శిక్షణ అభినందనీయం



షకలక శంకర్‌తో ఎంసీఏ బృందం

శ్రీకాకుళం కల్చరల్: సినీ హాస్య నటుడు షకలక శంకర్ అరసవల్లిలోని మణిపాత్రుని క్రియేటివ్ అకాడమీ (ఎంసీఏ) కార్యాలయాన్ని గురువా రం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగీత కారులు, దర్శకులు, నటులకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నా రు. అనంతరం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నాగేశ్వరరావు శిక్షణ కార్యక్రమాలను వివరిం చారు. కార్యక్రమంలో ఎంసీఏ సభ్యులు రామ కృష్ణ, దమ్ము రామారావు, తిరుమల, జానీ మాస్టర్, లక్ష్మణ్ కోడ, మ్యూజిక్ మాస్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష.. పేదలకు రక్ష

- అర్హతే ప్రామాణికంగా పథకాల వర్తింపు
- మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్:

జగనన్న సురక్ష...పేదలకు సేవా రక్ష అని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరా వు అన్నారు. మండల పరిధిలోని సిలగాం సింగువల స, తండేవలస గ్రామాల్లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ కార్యాల యాలకు వెళ్లి సర్టిఫికెట్ కోసం గంటల తరబడి వేచి ఉండి డబ్బులు ఖర్చుపెట్టి ధ్రువపత్రం వస్తుందో రాదో అన్న భయాందోళన ఉండేదని గుర్తు చేశారు. తాజాగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలు లబ్ధిదారుల చెంతకే వస్తున్నాయని చెప్పారు. పాదయాత్ర హామీలను 90శాతం నెరవేర్చిన ఘనత వైఎస్సార్ సీపీకే దక్కుతుందన్నారు. తండేవలసలో వివిధ సేవల ద్వారా 498 మందికి ధ్రువీకరణ పత్రా లు అందించామన్నారు. ఎన్నికలు వస్తే చాలు విపక్ష నేత చంద్రబాబు గుంటనక్క అవతారం ఎత్తి లేనిపో ని పథకాలు ఆశచూపించి మోసగిస్తారని మండిపడ్డా రు. రానున్న రోజుల్లో వంశధార ఫేజ్-2 పూర్తి చేసి వచ్చే ఏడాది మే నుంచి నీరు అందిస్తామని, రైతులు వరికి బదులుగా వాణిజ్య పంటల వైపు చూడాలన్నా రు. 19 టీఎంసీల నింపేందుకు రూ.185 కోట్ల వ్యయంతో హిరమండలం గొట్టాబ్యారేజీ వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కళింగకోమటి కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, జిల్లా రైతు విభాగం అధ్య క్షుడు అంబటి శ్రీనివాసరావు, ఎంపీపీ అంబటి నిర్మ ల, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దనరావు, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, పీఏసీఎస్ అధ్య క్షుడు గొండు కృష్ణ, సర్పంచ్‌లు పొన్నాన కూర్మారా వు, కంచు వసంత, చిట్టి రవికుమార్, కోణార్క్ శ్రీను, ఎంపీటీసీ బెండి సంజీవరావు, తహశీల్దార్



శ్రీకాకుళం రూరల్: లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

ఎస్.వెంకటరావు, ఎంపీడీఓ రఘు పాల్గొన్నారు.

గార: ఆర్థికాభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యమ ని, అవినీతికి ఆస్కారం లేని పథకాల అమలుచేస్తుం డటంతో దేశమంతా మనవైపే చూస్తుందని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. అంపోలు సచివాల య పరిధిలో ఎంపీపీ గొండు రఘురామ్ అధ్యక్షతన శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించా రు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, పీస శ్రీహరిరావు, జేసీఎస్ మండల ఇన్ చార్జి కొయ్యాన నాగభూషణం, బరాటం శ్రీధర్, ఎ. బాలకృష్ణమూర్తి, సుంకాన సురేష్, జల్లు గౌరిపతినా యుడు, ఎంపీటీసీలు ముద్దాడ గోవిందరావు, పొది లాపు రామజోగి, కోట రామారావు, మళ్ల నారాయణ మూర్తి, తమ్మిన అప్పలరాజు పాల్గొన్నారు.

లావేరు: కుల, మత, పార్టీలకు అతీతంగా ప్రతిఒక్క రికీ మంచి చేయాలన్న ఉద్దేశంతోనే సీఎం జగన్‌మో హన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నా రు. చినమురపాక, గుర్రాలపాలెం గ్రామాల పరిధి లోని సచివాలయాల వద్ద గురువారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ధ్రువపత్రాలు పంపి ణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.దిలీప్ చక్రవర్తి, ఎంపీడీఓ కె.సురేష్‌కుమార్, లావేరు, ఎచ్చెర్ల మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితులు రొక్కం బాలకృష్ణ, మాడుగుల మురళీధర్‌బాబా, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, సర్పంచ్‌ల సంఘం మండ ల అధ్యక్షుడు షేక్‌చాన్‌బాషా, వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, ఈఓపీఆర్‌డీ వి.విశ్వేశ్వరరావు, డీటీ నారాయణమూర్తి, ఎంఈఓ ఎల్.ఈశ్వరరావు, సర్పంచ్‌లు శటికం వెంకటరమణ, మీసాల పార్వతి, ఎంపీటీసీలు సిరిపురపు రాంబాబు, జనపాల బానో జీరావు, వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు గొర్లె సూర్యప్రకాశ్, సచివాలయం కన్వీనర్ బాలి శ్రీనివా సనాయుడు, నాయకులు శాంతాటి శ్రీనివాసరావు, మీసాల వెంకటప్పలనాయుడు, బగ్గు హరిప్రసాద్, పుచ్చల దాము, చిత్రి విజయ్‌కుమార్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలోని చిలకపాలేం, ఎస్ ఎంపురం, కుప్పిలి గ్రామాల్లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. దరఖాస్తు చేసు కున్న అర్హులకు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్ల కిరణ్‌కుమార్ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, జెడ్పీటీసీ, రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ అధ్యక్షురాలు బల్లాడ హేమమాలినీరెడ్డి, మాజీ ఎంపీపీ బల్లాడ జనార్దనరె డ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, నాయకులు మాడుగుల మురళీధర్‌బాబా, నేతింటి నీలమప్పడు, డొంక వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: మండలంలోని జీరుపాలెం గ్రామ సచివా లయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించా రు. అర్హులైన లబ్ధిదారులకు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి, వైఎ స్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయి కుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, నాయకులు చిల్ల వెంకటరెడ్డి, రాయపురెడ్డి భుజంగ రావు, మైలపల్లి కామరాజు, గొర్లె అప్పలనర్సునా యుడు, జీరుపాలెం సర్పంచ్ మాగుపల్లి రమ్య, ఎం పీటీసీ మైలపల్లి లక్ష్మి, నాయకులు మాగుపల్లి రాము డు, ప్రేమ్‌కుమార్, కామరాజు, యర్రయ్య, చిన్న, వాసుపల్లి పోలివాడు తదితరులు పాల్గొన్నారు.

గార: మండల కేంద్రం గారలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా జెడ్పీటీసీ మార్పు సుజాత ధర్మారావు లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశా రు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు మా ర్పు ధర్మారావు, సర్పంచ్ మార్పు పృథ్వీరాజ్, ఎంపీ టీసీ ఆరంగి రమణమూర్తి, తహశీల్దార్ జెన్ని రామా రావు, ఈవోపీఆర్‌డీ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



రణస్థలం: జీరుపాలెంలో సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



గార: ధ్రువపత్రాలు అందజేస్తున్న జెడ్పీటీసీ మార్పు సుజాత ధర్మారావు



ఎచ్చెర్ల క్యాంపస్: చిలకపాలెంలో ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే



లావేరు: గుర్రాలపాలెంలో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



గార: లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు



లావేరు: చినమురపాకలో ధ్రువపత్రాలు అందజేస్తున్న దృశ్యం

రాష్ట్రంలో పారదర్శక పాలన

రణస్థలం: సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రజ లకు సంపూర్ణంగా సంక్షేమ పథకాలు అందుతున్నా యని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం మండలం జీరుపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరి కీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పలువురు గ్రామస్తులు వీధి కాలువలు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యద ర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల నాయకులు లంకలప ల్లి ప్రసాద్, మహంతి పెదరామినాయుడు, చిల్ల వెం కటరెడ్డి, రాయపురెడ్డి భుజంగరావు, బడి రాంబా బు, మైలపల్లి కామరాజు, మహంతి చినరామినా యుడు, మహిళ అధ్యక్షురాలు గురాన మానస, జీరు పాలెం సర్పంచ్ మాగుపల్లి రమ్య, ఎంపీటీసీ మైలప ల్లి లక్ష్మి, నాయకులు మాగుపల్లి రాముడు, ప్రేమ్‌కు మార్, కామరాజు యర్రయ్య, చిన్న, వాసుపల్లి పోలి వాడు, రాయితి మహందాత, తోటయ్య,సూరాడ శ్రీ ను, కైలేష్, కేసం అప్పన్న, తాతారావు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ 40 ఏళ్లపా టు పార్లమెంట్ సభ్యునిగా, భారత కాంగ్రెస్ జాతీ య అధ్యక్షునిగా అందించిన సేవలు చిరస్మరణీయ మని ఆలిండియా దళిత రైట్స్ ఫోరం అధ్యక్షుడు కం ఠ వేణు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్ట చంద్రపతిరావు అన్నారు. కలెక్టర్ ఆఫీస్ సమీపం లోని మహాత్మా జ్యోతిరావు పూలే పార్క్, అరసవల్లి మిల్లు జంక్షన్ వద్ద జగ్జీవన్‌రామ్ వర్ధంతి గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయ కులు దీర్ఘాసి తిరుమలరావు, కొర్లకోట నీలయ్య మా స్టారు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు కాయితి వెంకటరమణ, సామాజికవేత్త గుత్తు చిన్నారావు, కర్రి రంగాజీదేవ్, జంగమ సంఘ జిల్లా అధ్యక్షులు విభూది సూరిబాబు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ రాణా రామారావు, బి.రాజారావు తదితరు లు పాల్గొన్నారు.



జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సంఘ నాయకులు

ఆస్పత్రికి వైద్య పరికరాల వితరణ

రణస్థలం: రణస్థలం సామాజిక ఆరోగ్య కేంద్రానికి శ్రేయాస్ పరిశ్రమ యాజమాన్యం సుమారు రూ.6ల క్షల విలువైన వైద్య పరికరాలను అందజేసిందని ఆస్పత్రి సూపరింటెండెంట్ ఎం.వి.ప్రసాదరావు తెలిపారు. సామాజిక కార్పొరేట్ బాధ్యతలో భాగం గా రణస్థలం సీహెచ్‌సీకి శ్రేయాస్ పరిశ్రమ యాజ మాన్య ప్రతినిధి గోపాల కృష్ణారెడ్డి వైద్య పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపరేషన్ చేసే సమయంలో రక్తప్రసరణ బయటకు రాకుండా చేసే రూ.1.5 లక్షల విలువైన డయోథెరి మి పరికరం ఎంతగానో ఉపయోగపడుతుందన్నా రు. మండలంలో జాతీయ రహదారి ఎక్కువగా ఉం డటంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటా యని, ఆ సమయంలో క్షతగాత్రులకు పరికరం ఉప యుక్తంగా ఉంటుందన్నారు. దీనితో పాటు బీపీ, సుగర్ టెస్టింగ్ మెషిన్లు, స్టెతస్కోప్ వంటి పరికరా లు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు, శ్రేయాస్ పరిశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.



రణస్థలం సీహెచ్‌సీకి వైద్య పరికరాలు అందిస్తున్న గోపాల కృష్ణారెడ్డి

చురుగ్గా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే

లావేరు: మండలంలోని పెదలింగాలవలస, చినలిం గాలవలస గ్రామాల్లో గురువారం సెంట్రల్ టీమ్ సభ్యులు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే చేపట్టా రు. సూపర్‌వైజర్ నీలిమ ఆధ్వర్యంలో 10 మంది సభ్యులు స్థానిక వైద్య సిబ్బందితో కలిసి రెండు గ్రామాల్లో ఎంపిక చేసిన ఇళ్లకు వెళ్లి వివరాలు సేక రించారు. మరుగుదొడ్లు, తాగునీరు, ఆరోగ్య పరిస్థి తిపై ఆరా తీశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఏఎంసీ మాజీ డైరెక్టర్ లుకలాపు అప్పలనాయుడు, సచివాలయ ఏఎన్ఎం ఎ.సుజాత, విలేజ్ హెల్త్ క్లిని క్ ఎంఎల్‌హెచ్‌పీ స్వర్ణలత, మాజీ సర్పంచ్‌లు శివాంగం నాగరాజు, గొర్లె రామినాయుడు, వట్టి సత్యనారాయణ, పీఎంసీ చైర్మన్ లంకలపల్లి మల్లేశ్వ రరావు, నాయకులు మీసాల నారాయణరావు, పతి వాడ గురునాయుడు, జగ్గురోతు రాము, ఆశ కార్యక ర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.



పెదలింగాలవలసలో సర్వే చేస్తున్న సభ్యులు

తర్లాడ మోహనరావు సంతాప సభ నేడు

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లాకు చెందిన సీనియర్ న్యాయవాది తర్లాడ మోహనరావు (79) గుండె సం బంధిత వ్యాధితో బాధపడుతూ మంగళవారం హై దరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కన్నుమూశా రు. ఈయన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచే శారు. ఎంతోమంది న్యాయవాదులకు, సివిల్, క్రిమి నల్ కేసుల్లో మెలకువలు నేర్పించారు. మోహనరా వు సంతాపసభ జిల్లా కోర్టు భవనంలో ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానాఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించనున్నట్లు జిల్లా బార్ అసో సియేషన్ అధ్యక్షుడు ఎన్ని సూర్యారావు తెలిపారు. న్యాయవాదులంతా హాజరుకావాలని కోరారు. కా గా, మోహనరావు కుటుంబసభ్యులను బార్ అసో సియేషన్ అధ్యక్షుడు ఎన్ని సూర్యావు, ప్రధాన కార్య దర్శి పి.రాము, కార్యదర్శి ఎస్.చిన్నారావు, లైబ్రరీ కార్యదర్శి భవానీ ప్రసాద్, సీనియర్ న్యాయవా దులు తర్లాడ రాధాకృష్ణ, పి.వి.రమణదయాళ్, వాన కృష్ణచంద్, కోత తిరుమలరావు, బగాది రామ్మోహన రావు, కొంక్యాన సుభాష్, టి.ఖగేంద్ర, కె.అప్పీ స్నాయుడు గురువా రం పరామర్శించారు.

ఘనంగా నీలమ్మతల్లి ఆవేటి వారం



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని పెద్దబరా టం వీధిలో నీలమ్మతల్లి అమ్మవారి ఆవేటి వా రం గురువారం ఘనంగా జరిగింది. అర్చకు లు పెంట ప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవా రి మూలవిరాట్‌కు పాలాభిషేకాలు నిర్వహిం చారు. అనంతరం అమ్మవారిని రజత కవచం తో ప్రత్యేకంగా అలంకరించారు. అష్టోత్తర, శతనామాలతో పూజలు చేశారు. భక్తులు అమ్మవారికి ముడుపులు సమర్పించారు. కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బరాటం సాయిరాజ్, అలపాన రమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

రణస్థలం: మండలంలోని ఎర్రవరం సబ్‌స్టేషన్ పరిధిలోని ఎర్రవరం, గోసాం , మహంతిపాలెం, ఎస్.జి.ఆర్.పురం, గొర్లెపేట, లంకపేట, చుక్కపేట గ్రా మాలకు ఈనెల 8న విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. 33/11కేవీ ఫీడర్ కండక్టర్ మార్పిడి కారణంగా ఉదయం 10నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యు త్ సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

చెరువు గట్లపై మొక్కల పెంపకంతో లబ్ధి




మొక్కలు నాటుతున్న డ్వామా పీడీ చిట్టిరాజు, ప్రజాప్రతినిధులు

గార: చెరువు గట్లపై మొక్కలు నాటడం వల్ల ఫలసాయంతో పాటు పర్యావరణానికి మేలు కలుగుతుందని డ్వామా పీడీ జి.వి.చిట్టిరాజు అన్నారు. గార మండలం రామచంద్రాపురం పంచాయతీ జొన్నలపాడు పరిధిలోని శివయ్య చెరువు గట్టుపై 120 కొబ్బరి మొక్కల ను గురువారం నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హా మీ పథకం పనులను వర్షాకాలంలోనూ జరిపేందుకు ప్రభుత్వం మార్గదర్శ కాలు విడుదల చేసిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గొలివి వెంకటరమణ మూర్తి, ఎంపీటీసీ రుప్ప శ్రీనివాసరావు, అంబటి లింగమూర్తి, శీర సత్యం, గొలివి గోవిందరావు, శీర ప్రభాకరరావు, చీపురు అప్పలసూరి పాల్గొన్నారు.

భవన నిర్మాణాలు వేగవంతం చేయాలి

గార: సచివాలయ స్థాయిలో భవన నిర్మాణ పనులు వేగవంతం చేయా లని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ సిబ్బందిని ఆదేశించారు. గార మండ ల కేంద్రంలో గురువారం జరిగిన జగ నన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగులతో మాట్లాడారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు సమష్టిగా పని చేయాలన్నా రు. త్వరితగతిన భవనాలు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మార్పు పృథ్వీరాజ్, ఎంపీటీసీ ఆరంగి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేసీ నవీన్

నేడు గెద్దకంచరాంలో గడపగడపకు మన ప్రభుత్వం

జి.సిగడాం: గెద్దకంచరాం గ్రామ సచివాలయం పరిధిలో శుక్రవారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ మీసాల సత్యవతి తెలిపారు. ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆధ్వర్యం లో జరిగే ఈ కార్యక్రమానికి అధికారులు విధిగా హాజరుకావాలన్నారు.

జియో ఫోన్ ఆవిష్కరణ

శ్రీకాకుళం అర్బన్: అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవస్థానంలోని అనివెటి మండపంలో ఈవో వి.హరిసూర్యప్రకాష్ చేతులమీదుగా కొత్త జియో ఫోన్‌ను గురువారం ఆవిష్కరించారు. కార్య క్రమంలో జేసీ లుకలాపు హరికృష్ణ, జియో ఆపరే షన్స్ అధికారి జి.రవికుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.